

వైభవంగా వెంకటేశుని నగర సంకీర్తన

విశాలాంధ్ర-మాకవరపాలెం: మాకవరపాలెం లో వెంకటేశ్వరుని నగర సంకీర్తన కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ మేరకు తామరం వెంకటేశ్వర స్వామి నగర సంకీర్తన కార్యక్రమం మండలంలోని భక్తులు మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామునే బయలుదేరి మాకవరపాలెం లో ఆలయాలు వద్దకు వెళ్లి పూజలు నిర్వహించి అనంతరం రోడ్డుపై వెంకటేశ్వర స్వామి నామాలు పలుకుతూ స్వామి వారి చిత్రపటాలను పట్టుకుని మాకవరపాలెం కాంప్లెక్స్ వద్ద నుండి తామరంలోని వెంకటేశ్వర స్వామి గుడి వరకు సంకీర్తన కార్యక్రమం చేపట్టారు.వీరితో పాటు అయ్యప్ప స్వామి మాలా దారణ ధరించిన స్వాములు మరియు అధిక సంఖ్యలో భక్తులు మహిళలు ఆలయమునకు చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

విచారణ జరిపి వాస్తవాలు తెలుసుకుంటాం : డిడి రాజేశ్వరి

విశాలాంధ్ర-నాతవరం: నాతవరం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం పై గత రెండు రోజులుగా వచ్చిన కథనాలపై విచారణ జరిపి వాస్తవాలు తెలుసుకొని, చర్యలు తీసు కుంటామని డిప్యూటీ డైరెక్టర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న బాలికల వసతి గృహాన్ని సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రాజేశ్వరి సందర్శించినారు. అప్పటికే అక్కడ ఉన్న మండల తెలుగుదేశం నాయకులు ఆమెతో మాట్లాడుతూ ఆకతాయుల అల్లరి ఎక్కువ అవుతుందని, సరిగ్గా మెనూ పెట్టడం లేదని, మరుగుదొడ్లు శుభ్రం లేవని, మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, తెలుగు యువత అధ్యక్షుడు శెట్టి లోవ ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె మాట్లాడుతూ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించాలని ఆకతాయిల వేధింపులు , మెనూ అమలు విషయంపై తెలుసుకున్నారని అన్నారు. తెలుగుదేశం నాయకుడు షేక్ రజాక్ మాట్లాడుతూ నాతవరం బాలికల వసతి గృహంపై రెవెన్యూ అధికారుల చేత విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయని అన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ బాలికలు వసతిగృహం నుండి జిల్లా పరిషత్ హైస్కూల్ కి వెళ్లాలంటే కిలోమీటర్ పైన దూరం నడిచి వెళ్లాలని దీంతో ఆకతాయిలు వేధింపులు ఎక్కువ అవుతున్నాయని దీనిపై వెంటనే హైస్కూల్ కు దగ్గరగా ఉన్న బాలుర వసతి గృహంను బాలికలకు కేటాయించాలని, అక్కడ ఉన్న బాలురను బాలికల వసతి గృహమునకు మార్చాలని అన్నారు. దీనిపై డిప్యూటీ డైరెక్టర్ రాజేశ్వరి నాతవరం తహసిల్దార్ ఎ.వేణుగోపాల్ తో కలిసి బాలుర వసతిగృహంను సందర్శించి, అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, స్టూడెంట్ యూనియన్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

వైసిపి సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టులు అన్యాయం

జగన్, వైసిపి నాయకులపై అసభ్య పోస్టులు పెడుతున్న టిడిపి సోషల్ మీడియాపై కూడా చర్యలు తీసుకోవాలి

మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా అధ్యక్షులు 'బూడి'

విశాలాంధ్ర-అనకాపల్లి: రాష్ట్రంలో వైసిపి సోషల్ మీడియా కార్యకర్తల పై అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నారంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ,అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ సోదరుడు మలసాల కుమార్ రాజా అడిషనల్ ఎస్పి దేవా ప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ. మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డిని,ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ (టిడిపి)కి అనుబంధంగా ఉన్న సోషల్ మీడియా నిరంతరంగా దుర్భాషలాడుతూ,పరువు నష్టం కలిగించే కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం కక్షపూరితంగానే వైసిపి కార్యకర్తలు,నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నారని చట్టం అందరికీ సమానమే అయితే,వైసీపీ నాయకులపై అసభ్యకర పోస్టులు పెట్టిన టిడిపి సోషల్ మీడియా కార్యకర్తలపై కూడా కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి మాజీ శాసనసభ్యులు అదీప్ రాజు, రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ ,అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, అనకాపల్లి మండలం ఎంపీపీ గొర్లి సూరిబాబు,కశింకోట మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, మాజీ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్,అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవిందు,కశింకోట మండలం ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు,కశింకోట మండలం వైస్ ఎంపీపీ పెంటకోట శ్రీనివాస్, 80వ వార్డు ఇంచార్జ్ కె.ఎం నాయుడు,ఎంపీటీసీ కన్నారావు,ఆర్టీసీ సత్యనారాయణ, తుమ్మపాల సర్పంచ్ తట్టా పెంటయ్య, నోట్ల శ్రీనివాస్,కర్రి రమేష్,చదరం చిన్న, వెలుగుల కృష్ణ చైతన్య, డానీ,కోన ఉమా,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడుల్లో బెల్లం పులుపు ధ్వంసం ...

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కె. కోటపాడు మండలం కోరువాడ గ్రామంలో శనివారం ఎక్సైజ్ అధికారులు, పోలీసులు జరిపిన దాడుల్లో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉన్న 800 లీటర్ల బెల్లపు ధ్వంసం చేశారు. కురువాడలో ఉత్తర దిశగా ఉన్న కండిపల్లి చెరువు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా నాటు సారా బట్టీలను, 800 లీటర్లు పులిసిన బెల్లపు ఉట్లను గుర్తించామని, బట్టి వద్ద వాటిని ధ్వంసం చేశామన్నారు.వ్నాటు సారాయి తయారీదారులను గుర్తించి అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని సి.ఐ పాపునాయుడు తెలిపారు.

వైభవ వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణం కరపత్రం విడుదల

విశాలాంధ్ర-యస్. రాయవరం : మండల కేంద్రమైన ఎస్. రాయవరంలో వైభవ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు కరపత్రాలు విడుదల చేశారు. శనివారం యస్. రాయవరం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ ధర్మకర్త బొలిశెట్టి గోవిందరావు మాట్లాడుతూ.... స్థానిక వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ లో భాగంగా కళ్యాణం జరుగుతదని తెలిపారు. 20తేది నుంచి 23 తేదివరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. యస్. రాయవరం గ్రామంలో నిర్మాణం చేస్తున్న అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణం జరుగుతుందని మండల లో భక్తులు ప్రజలు సహాయ సహకారాలు అందించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్కోజు ఆదిమూర్తి, ఎంపీటీసీలు బైపా శ్రీనివాసరావు, నిర్వాహకులు యల్లపు నాగ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి

- సాగునీటి సంఘాలు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తిచేయాలి
- సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టరు విజయక్రిష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: జిల్లాలో యాభై మంది పైబడి జనాభాగల ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో దుమా, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు భవనాలు, నీటిపారుదల తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖలవారీగా నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలన్నారు. అన్నిశాఖల అధికారులకు వచ్చే సమావేశానికి పూర్తిచేయాల్సిన లక్ష్యాలను నిర్దేశించవలసినదిగా జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు. లక్ష్యాలు పూర్తిచేయని అధికారులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండలంలో జరిగే అన్ని అభివృద్ధి పనులను మండల అభివృద్ధి అదికారి పర్యవేక్షించాలని, పూర్తిచేయుటకు భాద్యత తీసుకోవాలని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను నవంబరు 15వతేదీ నాటికి నూరుశాతం ప్రారంభించాలని, 31వ తేదీనాటికి 75శాతం పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలో 50 మందికి పైబడి జనాభాగల ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డుసౌకర్యం కల్పించుటకు పనులు గుర్తించి పూర్తిచేయాలని తెలిపారు. రోడ్లు భవనాల శాఖకు గుంతలు పూడ్చే పనులకు సంబంధించి జిల్లాకు మంజూరయిన 534 లక్షల రూపాయలు విలువచేసే 74 పనులను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని మన జిల్లాలోనే ప్రారంభించారని, రోడ్లపై ఎక్కడా గుంతలు లేకుండా పనులు పూర్తిచేయాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి జిల్లా లో కోటి ఇరవై రెండు లక్షల మందికి పని కల్పించాల్సి ఉండగా ఇప్పటి వరకు తొంబైనాలుగు లక్షల అరవై అయిదు వేల మందికి పని కల్పించడం జరిగిందని, మిగిలిన లక్ష్యాలను పూర్తిచేయాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి నూరు రోజుల పనిదినాలు కల్పించవలసిన లక్ష్యంలో పది శాతం మాత్రమే లక్ష్యం చేరుకోవడంపై అసంతృప్తి వ్యక్తంచేసారు. ప్రతి కుటుంబానికి నూరు రోజుల పనిదినాలు కల్పించాలని, ఇంటి నిర్మాణానికి తొంబై పనిదినాలు లక్ష్యం కూడా పూర్తిచేయాలని, ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా జనవరి నాటికి లక్ష గృహాలు పూర్తిచేయాలని లక్ష్యం గా నిర్ణయించారని, జిల్లాకు 6067 గృహాలు లక్ష్యం నిర్ణయించారని, ఇప్పటివరకు 1692 గృహాలు మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన 4375 గృహలను డిశంబరు 31నాటికి శతశాతం పూర్తిచేయాలని, అందుకు గాను ప్రణాళిక ప్రకారం ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. పోలింగు సిబ్బందికి శిక్షణ అందించాలని, ఎన్నికలు సజావుగా పూర్తిచేయుటకు రెవిన్యూ అధికారులతో సమన్వయంగా పనిచేయాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల నిబంధనలను అనుసరించి ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గణాంకాధికారి (సిపిఒ) జి.రామారావు, జిల్లా గ్రామీణాభివృది సంస్థ ప్రోజెక్టు దెరెక్టరు కె. శచీదేవి హౌసింగు ప్రోజెక్టు డైరెక్టరు వై. శ్రీనివాస్ పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వి.నాయుదు, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సిహెచ్.ఎస్.ఆర్.ఎన్.వి. రమేష్, దుమా ప్రోజెక్టు డైరెక్టరు ఆర్. పూర్ణిమాదేవి, మండల అభివృద్ధి అదికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

హోరా హోరీగా రెండవ రోజు రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో హాకీ క్రీడా ప్రాంగణంలో జరుగుచున్న ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాల బాలికల హాకీ పోటీలు హెూరా హెూరీగా జరిగాయి. రెండో రోజు బాలికల విభాగం లో 12మ్యాచ్ లు జరగగా నెల్లూరు -శ్రీకాకుళం 0-1 శ్రీకాకుళం విజయం సాధించింది. కృష్ణ -ఈస్ట్ గోదావరి టై గా ముగిసింది. ప్రకాశం -విశాఖపట్నం 0-3 విశాఖపట్నం విజయం సాధించింది.వైస్సార్ కడప -వెస్ట్ గోదావరి -9-0 వైస్సార్ కడప విజయం చేరుకుంది. కర్నూల్ -విజయనగరం 1-0 కర్నూల్ విజయం. కృష్ణ -శ్రీకాకుళం 2-0 కృష్ణ విజయం.ఈస్ట్ గోదావరి -నెల్లూరు 1-0 ఈస్ట్ గోదావరి విజయం. చిత్తూరు -విశాఖపట్నం 1-0 విశాఖపట్నం విజయం. వైస్సార్ కడప -గుంటూరు 4-0 వైస్సార్ కడప విజయం. క్వాటర్స్ కు చేరి సెమిస్ కు తలపడనున్న జట్లు వైస్సార్ కడప-విజయనగరం 8-0 వైస్సార్ కడప విజయం.కృష్ణ -చిత్తూరు 0-1 చిత్తూరు విజయం.విశాఖపట్నం -ఈస్ట్ గోదావరి 5-0 విశాఖపట్నం విజయం. కర్నూల్ -గుంటూరు 1-0 కర్నూల్ విజయం తో సెమిస్ కు చేరుకున్నాయి. బాలురు విభాగం లో 14 జట్లు తలపడగా ఈస్ట్ గోదావరి- విజయనగరం -3-0 ప్రకాశం -కర్నూల్ 2-0 ప్రకాశం విజయం. విశాఖపట్నం- అనంతపురం 5-0 విశాఖపట్నం విజయం.చిత్తూరు -శ్రీకాకుళం 1-0 చిత్తూరు విజయం. వైఎస్ఆర్ కడప -కృష్ణ 8-0 వైఎస్ఆర్ కడప విజయం.కర్నూలు -విజయనగరం 1-0 కర్నూలు విజయం .ప్రకాశం -ఈస్ట్ గోదావరి 1-2 ఈస్ట్ గోదావరి విజయం. విశాఖపట్నం -వెస్ట్ గోదావరి 7-0 విశాఖపట్నం విజయం. చిత్తూరు -గుంటూరు 2-0 చిత్తూరు విజయం.వైఎస్ఆర్ కడప ఎస్.పి ఎస్.ఆర్ నెల్లూరు 2-0 వైయస్సార్ కడప విజయం తో క్వాటర్స్ చేరి సెమీస్ చేరిన జట్లు వైఎస్ఆర్ కడప- అనంతపురం 6-0 వైఎస్ఆర్ కడప విజయం ఈస్ట్ గోదావరి- గుంటూరు 2-0 ఈస్ట్ గోదావరి విజయం ప్రకాశం-చిత్తూరు 0-1 చిత్తూరు విజయం.విశాఖపట్నం- నెల్లూరు 5-0 విశాఖపట్నం విజయం తో సెమీస్ కు ఎంపిక అయ్యాయి.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా షేక్ నాగూర్

విశాలాంధ్ర-పాయకరావుపేట: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలంలోని గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లెక్కల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న షేక్ నాగూర్ ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో షేక్ నాగూర్ స్థానం లభించింది. ఈనెల 11వ తేదీన విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకుంటారు. నాగూర్ కు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. తనకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం వెనుక పాఠశాల హెచ్ఎం రామారావు, తోటి ఉపాధ్యాయుల సహకారం ఉందని నాగూర్ తెలిపారు.

కేజే.పురం పశు వైద్యశాలలో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర -మాడుగుల: మాడుగుల మండలం కేజే.పురం పశు వైద్యశాలలో శనివారం మధ్యాహ్నం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కొద్దిగా ఫర్నిచర్ టేబుల్, కృత్రిమ గర్భ దారణ ఇంజక్షన్లు నిల్వ చేసే కంటైనర్ ద్వంసం అయ్యాయి. అదృష్టవశాత్తు ఎవరికి ఏ ప్రమాదం జరగలేదు. రికార్డులకు ఎటువంటి నష్టం జరగలేదని పశు వైద్యాధికారి డా.మణిలక్ష్మణ్ తెలిపారు.

గ్రామ సభల్లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలి

విశాలాంధ్ర-మాకవరపాలెం : రీ సర్వే జరిగిన గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో 770 ఫిర్యాదులు వచ్చాయని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని తాహశీల్దార్ రామారావు వీఆర్వోలను ఆదేశించారు. రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాల మంజూరులో కూడా అవకతవకలు జరిగాయని వచ్చిన ఫిర్యాదులపై పరిశీలించి నివేదికను అందజేయాలని వీఆర్వోలకు ఆయన సూచించారు. డిప్యూటీ తాహశీల్దార్ సోమశేఖర్ వీఆర్వోలు పాల్గొన్నారు.

పెంటకోటలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని పెంటకోట గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, చిక్కాల శ్రీను ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కంకిపాటి వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు గేదెల అప్పలరాజు, బూత్ ఇంచార్జ్ గండవర్తి గోవిందు, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లపురెడ్డి రమాకుమారి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రగడ

విశాలాంధ్ర-యలమంచిలి: నియోజకవర్గం టీడీపీ ఇన్ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావుని ఏపీ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ప్రభుత్వం నియమిస్తూ శనివారం ఉత్తరాలు జారీ చేసింది. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమించడం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ పదవి ద్వారా నాకు మరింత బాధ్యత పెరిగిందని ఈ అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఎప్పుడు రుణపడి ఉంటానని తెలిపారు.

ప్రగడకి పదవి వరించడంతో ఆనందం వ్యక్తం చేసిన పప్పల

విశాలాంధ్ర-యలమంచిలి: తెలుగుదేశం పార్టీ నియోజవర్గ కార్యాలయంలో యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావుకి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నియమించినందుకు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావుకి, కార్యకర్తలకు స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జిలు ఆదారి ఆదిమూర్తి, బొద్ధపు శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొటారు సాంబ, కౌన్సిలర్ రామకృష్ణ, తెలుగు యువత యువత అధ్యక్షులు నమ్మి రమణ, గొర్లి బాబురావు, నానేపల్లి సుబ్బయ్య నాయుడు, మాజీ కౌన్సిలర్ పిల్ల గంగాధర్, దాడిశెట్టి పైడియ్య, సూరకాసుల రమణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-అచ్యుతాపురం : స్థానిక ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నిత్యవసర సరుకులను దాతలు శనివారం పంపిణీ చేశారు . దువ్వాడలో ఉన్న ఫస్ట్ స్టెప్ ప్లే స్కూల్ వారు ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు పి ఎస్ టి పట్నాయక్ మాట్లాడుతూ ఫస్ట్ స్టెప్ ప్లే స్కూల్ వారు చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని విద్యార్థులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు , ఈ కార్యక్రమంలో ఫస్ట్ స్టెప్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ స్వప్న , ప్రిన్సిపాల్ సంధ్య , ఉపాధ్యాయినిలు శిరీష , సుప్రియ, ఆశ్రమ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో బ్రాహ్మణులు నియామకంపై హర్షం

విశాలాంధ్ర-చోడవరం: రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం శనివారం ప్రకటించిన రెండవ జాబితా నామినేటెడ్ పదవులు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరికి అవకాశం కల్పించినందుకు చోడవరం శ్రీ గణేశ గాయిత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు కందర్ప కృష్ణమూర్తి (కిష్టప్ప), అధ్యక్షుడు పుట్రేవు శ్యాం ప్రసాద్, కార్యదర్శి వింజమూరి శంకర్, వైస్ ప్రెసిడెంట్, పూర్వపు ఆంధ్రా బ్రాహ్మణ కార్పొరేషన్ చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, ఉప కార్యదర్శి కొమ్మనమంచి నరసింహ మూర్తి శనివారం అభినందనలు తెలియజేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ.పి. ప్రభుత్వ అడ్వైజర్ (విద్యార్థులు - ఎథిక్స్ అండ్ వాల్యూస్) కాబినెట్ హెూదాతో చాగంటి కోటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ఛైర్మన్ గా సీతంరాజు సుధాకర్ లను నియమిస్తూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నిర్ణయం పట్ల బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రభుత్వం పెద్దపీట వేయడం శుభ సూచికం అన్నారు. హిందూ సంప్రదాయాన్ని ఆగమ శాస్త్రాలు అవగాహన ఉన్న బ్రాహ్మణులు కూడా పాలకవర్గంలో ఉండడం రాష్ట్ర పురోభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గ అభ్యున్నతికి కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కూటమి ప్రభుత్వానికి చోడవరం శ్రీ గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ కృతజ్ఞతలు తెలియజేసారు.

11న చలో ఆర్డీవో కార్యాలయానికి తరలిరండి : కోన లక్ష్మణ

విశాలాంధ్ర-అనకాపల్లి: భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 11న తలపెట్టిన చలో ఆర్డీవో కార్యాలయం కార్యక్రమానికి కార్మికులందరూ తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శికోన లక్ష్మణ పిలుపునిచ్చారు. స్థానిక వేల్పుల వీధి సర్వకామదాంబ పార్కు వద్ద గల కార్మికులు అడ్డా లో శనివారం జరిగిన భవన నిర్మాణకార్మికుల సమావేశం జరిగింది. ముందుగా 11న అనకాపల్లి ఆర్‌డివో కార్యాలయం వద్ద జరిగే ధర్నా కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి పెనం పై నుండి పొయ్యిలో పడినట్లుగా చందగా ఉందన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధంగా బోర్డు ద్వారా కార్మిక స్కీం లు ప్రయోజనాలు అమలు చేయాలని కోరారు.. బోర్డు నుండి గత ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను . అలాగే రాష్ట్ర విభజన సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు నుంచి ఆంధ్రప్రదేశ్ సంక్షేమ బోర్డుకి రావలసిన వాటాను తెలంగాణ ప్రభుత్వం నుండి రప్పించాలని డిమాండ్ చేశారు. కొత్త ఇసుక పాలసీని పెట్టి . అందరికీ ఇసుక ఉచితమే అంటూ ప్రకటించి . ఆచరణలో చూసినప్పుడు ఇసుక ఉచితంగా రావడం లేదున్నారు. కొంతమంది దళారీలు ఇసుక బ్లాక్లో చేసి అధిక ధరలకు అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వమే అన్ని నగరాలలో స్టాక్ పాయింట్ల ద్వారా ఇసుక సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇసుక రీచ్ల వద్ద నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని అక్రమ ఇసుక . అరికట్టి సహజ సంపద అయిన ఇసుకను సామాన్య ప్రజలకు అందుబాటులో తెచ్చి కార్మికులు కు ఉపాధి కల్పించాలనిప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని, పెండింగ్ లో ఉన్న క్లైం లు యివ్వాలని, పెరిగిన స్టీల్, సిమెంట్, ఐరన్ ధరలు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ధర్నా లో భాగంగా 11 న అనకాపల్లి జిల్లా నలుమూలు నుండి భవన నిర్మాణ కార్మికులు జీవీఎంసీ అనకాపల్లి జోన్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆర్ డి వో కార్యాలయం కు తరలి వచ్చి జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమం లో మద్దాల రాము, ఎలమంచిలి బుజ్జి, యల్లపు శ్రీనివాస్ రావు, శ్రీను, మద్దాల రామకృష్ణ,బుద్ధి రెడ్డి రమణ, అప్పలనాయుడు పాల్గొన్నారు.

కింతాడలో బండారు, కన్నూరుల మధ్య ఆధిపత్య పోరు

వెయ్యి సభ్యత్వాల నమోదులో ప్రథమ స్థానం

విశాలాంధ్ర-కే కోటపాడు : తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వాల నమోదు కార్యక్రమం మాడుగుల నియోజకవర్గంలో కింతాడ గ్రామం ప్రథమ స్థానంలో నిలిచింది. అనేక గ్రామాల్లో పార్టీ సభ్యత్వ నమోదు వందలోపు ఉంటే కింతాడలో వెయ్యి మార్కు దాటింది. ఇందుకు ప్రధాన కారణం అక్కడ ఇద్దరు నాయకులు పోటాపోటీ ప్రచారం. ఇద్దరూ ఆ గ్రామంలో పట్టుకోసం పోటీపడుతున్నారు. ఒకరు మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు మరొకరు క్లస్టర్ ఇంచార్జ్ కన్నూరు సూర్యనారాయణ. వీరిద్దరి మధ్య వచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉంది. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వద్ద ఎక్కువ మార్కులు కొట్టేయాలని వీరి తాపత్రయం. ఎమ్మెల్యే మాత్రం ఎవరూ ఎక్కువ కాదు ఎవరూ తక్కువ కాదు అంటూ ఇద్దరు భుజాలు నిమరుతున్నారు. సరిగ్గా ఈ సమయంలోనే సభ్యత్వాలు నమోదు విరివిగా జరగాలని కేంద్ర పార్టీ ఆదేశాలు ఇవ్వడంతో ఆ గ్రామంలో వేడిపుట్టింది. గ్రామ నాయకులు ఇద్దరు పోటా పోటీగా సభ్యత్వాల సేకరణ చేస్తున్నారు. మాడుగుల చీడికాడ దేవరాపల్లి కె కోటపాడు మండల కేంద్రాల్లోనే సభ్యత్వ నమోదు మందకొడిగా సాగుతుంది. అలాంటిది కింతాడ శివారు గ్రామాల్లో ప్రతిరోజు తిరుగుతూ ఎవరికి వారు సభ్యత్వ నమోదు చేయిస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలోనూ 35 వేల నుండి 50 వేల సభ్యత్వాలు నమోదు చేయించాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. అలాగే ఈ దఫా కొత్తగా లక్ష రూపాయల కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం కూడా అందజేస్తున్నారు. లక్ష సభ్యత్వం కూడా నియోజకవర్గానికి 20 నుండి 30 చేయించాలని పార్టీ నిర్దేశించింది. కేకోటపాడు మండలంలో 32 గ్రామ పంచాయతీలు ఉండగా ఏ గ్రామం లో కూడా వంద దాటలేదు. కింతాడలో మాత్రం ఇద్దరు నాయకులు వెయ్యి దాటించేశారు. మాడు గుల నియో జకవర్గంలో పార్టీ నిర్దేశించిన మేరకు సభ్యత్వాలు పూర్తి చేయడం జరుగుతుందని స్థానిక నాయకులు చెబుతున్నారు. అలాగే నియోజకవర్గంలో అత్యధికంగా నమోదు చేయించిన గ్రామాలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేస్తానని ఎమ్మెల్యే బండారు ప్రకటించారు. ఇప్పటి వరకు నియో జకవర్గంలో కింతాడ ప్రథమ స్థానంలో ఉంది ఎక్కడ ఇద్దరు నాయకులు కష్టపడ్డారు. మరి బహుమతి ఎవరికి అందజేస్తారో అన్నది ప్రశ్నార్థకం.

కన్నూరు సూర్యనారాయణ

బంగారు నరసింహ నాయుడు